**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం 28 మార్చి 2025 పేజీలు : 5 వేల : 2.00




## 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్




కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిస్వి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరి కిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ఎక్సైజ్ శాఖ అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని కమిషనర్ అదేశాలు ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు బంజారా హిల్స్, చిక్కడ్‌పల్లి, గండిపేట్, కొండపూర్, పెద్ద అంబర్‌పేట్ , కూకట్‌పల్లి, అమీన్‌పూర్, హసన్‌పర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాల గుర్తింపు పూర్తయింది. అద్దె భవనాలు లభించని మారేడ్‌పల్లి, మీర్‌పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, అల్వాల్ కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు.. ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని ప్రత్యేక గదుల్లో ఏర్పాటు కానున్నాయి.

## శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు
## భారీగా తరలివస్తున్న కన్నడ భక్తులు



నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలకు శ్రీశైలం మహా క్షేత్రం ముస్తాబయింది. తమ ఆడపడుచు శ్రీ భ్రమరాంబ అమ్మవారికి సారే సమర్పించేందుకు లక్షలాది మంది కన్నడ భక్తులు పాదయాత్రగా శ్రీశైల క్షేత్రానికి తరలి వస్తున్నారు. ఉగాది మహోత్సవాలు పురస్కరించుకొని శ్రీశైలంలో ఐదు రోజుల పాటు భ్రమరాంబ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సుమారు పది లక్షల మంది భక్తులు శ్రీశైలం చేరుకునే అవకాశం ఉందని దేవస్థానం అధికారులు అంచనా వేశారు. అందుకు తగ్గట్టుగా భక్తులకు ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపకాంతులతో ఆలయం ముస్తాబైంది. శ్రీశైలం మహాక్షేత్రంలో నేటి నుంచి 31 వ తేదీ వరకు ఉగాది మహోత్సవం వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ఈఓ శ్రీనివాస రావు సిబ్బంది భక్తుల ఏర్పాట్ల పనులలో నిమగ్నమయ్యారు. ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఆలయంలో నేటి ఉదయం యాగశాల ప్రవేశం తో ఉగాది మహోత్సవాలకు ఈఓ శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. మొదటిరోజు అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రకి బృంగివాహనంపై స్వామి అమ్మవార్లు శ్రీశైలం పురవీధులలో విహరించనున్నారు. మహాక్షేత్రంలో 5 రోజుల పాటు జరుగనున్న ఈ మహోత్సవాలకు కర్ణాటక రాష్ట్రం నుంచి కన్నడ భక్తులు తండోపతండాలుగా భక్తిశ్రద్ధలతో వందల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ వస్తున్నారు. అక్కడక్కడ మంచినీళ్లు అల్పాహారం భోజన వసతి భక్తులకు ఏర్పాటు చేశారు. అలసిన భక్తులకు అనారోగ్యంతో బాధపడుతున్న భక్తుల కోసం ఉచితంగా మెడికల్ క్యాంపులు పెట్టి అధికారులు సేవకు భక్తుల సేవలో నిమగ్నమయ్యారు. శ్రీ భ్రమరాంబ దేవిని కర్ణాటక రాష్ట్రం వాసులు ఆడపడుచుగా భావిస్తారు. ఉగాది ఉత్సవాల్లో భాగంగా కన్నడిగులు కర్ణాటక ప్రాంతం నుంచి కర్నూలు మీదుగా ఆత్మకూరు చేరుకొని వెంకటాపురం అటవీ ప్రాంతంలో నడుచుకుంటూ కొండలు కోనలు దాటుకొని శ్రీశైలానికి చేరుకుంటారు. ఈ ఏడాది భ్రమరాంబా దేవి సన్నిధికి కన్నడ భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా స్వామివారి గర్భాలయ అభిషేకాలు, స్పర్శ దర్శనాలను ఆలయ అధికారులు నేటి నుంచి నిలిపివేశారు. భక్తులకు 3 క్యూలైన్ల ద్వారా మాత్రమే స్వామి అమ్మవార్ల అలంకార దర్శనం కల్పించనున్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు తాగునీరు, అల్పాహారాన్ని నిరంతరం అందిస్తున్నారు.

## చార్ ధామ్ యాత్ర 2025 బద్రీనాథ్
## కేదార్నాథ్ దగ్గర కొత్త రూల్స్




సంవత్సరానికి ఒక్కసారి వచ్చే చార్ ధామ్ యాత్ర కోసం భక్తులు, యాత్రికులు ఎంతగానో ఎదురు చూస్తూ ఉంటారు. ఈ సారి అక్షయ తృతీయ (ఏప్రిల్ 30) రోజున గంగోత్రి, యమునోత్రి దేవాలయాల తలుపులు తెరవడంతో యాత్ర ప్రారంభం అవుతుంది. మే 2వ తేదీన కేదార్నాథ్ టెంపుల్ తెరుచుకుంటుంది. ఆ తర్వాత మే4వ తేదీన బద్రీనాథ్ గుడి తలుపులు తెరుచుకోవడంతో పూర్తిస్థాయి యాత్ర ప్రారంభం అవుతుంది. ఈ సారి (2025) యాత్ర కోసం ఈసారి కొత్త నియమాలను తీసుకొస్తున్నారు ఆలయ ధర్మకర్తలు. చార్ ధామ్ యాత్రకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసేందుకు, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసేందుకు నియమాలను తీసుకొస్తున్నట్లు కేదార్నాథ్-బద్రీనాథ్ పండా సమాజ్ తెలిపింది. చార్ ధామ్ యాత్రలో యూటూబర్స్, సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్స్ ను బ్యాన్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆలయ పరిసరాలలో ఎవరైనా షార్ట్స్ చేసినా.. యూట్యూబ్ వీడియో కంటెంట్ క్రియేట్ చేసిన కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అంతేకాకుండా అలాంటి వారి టికట్లు రద్దు చేసి ఇంటికి పంపిస్తామని హెచ్చరించారు. కొత్త నియమాలకు సంబంధించి ఉత్తరాఖండ్ ప్రభుత్వంతో కూడా చర్చలు జరిపినట్లు తెలిపారు.

## సౌత్ కొరియాలో కార్చిచ్చు 24 మంది మృతి




సౌత్ కొరియాలో కార్చిచ్చు చెలరేగింది. మంటల కారణంగా ఇప్పటివరకు 24 మంది మృతి చెందారు. మరో 19 మందికి గాయాలయ్యాయి. అంతేకాక.. 1300 ఏండ్లనాటి పురాతన బౌద్ధ దేవాలయం కూడా బుగ్గిపాలైంది. 200లకు పైగా ఇండ్లు, పరిశ్రమలు, వెహికల్స్ కాలిపోయాయి. అండోంగ్, ఉయిసియాంగ్ , సాంచియాంగ్ కౌంటీలతోపాటు ఉల్సాన్ సిటీలోనూ బుధవారం నాటికి 43 వేల ఎకరాలు కాలి బూడిదయ్యాయి. మంటలను ఆర్పేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. గాలి కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తుండటంతో వాటిని అదుపు చేయడంలో అధికారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ కార్చిచ్చుపై దక్షిణ కొరియా ప్రధానమంత్రి, తాత్కాలిక అధ్యక్షుడు హన్ డక్- సూ స్పందించారు. మానవ తప్పిదమే కార్చిచ్చుకు కారణమని అధికారులు అనుమానిస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## తెలంగాణలో దంచికొడుతున్న ఎండలు
## మూడు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్



తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండుమూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఉపాధి కూలీల సమస్యలపై కదం తొక్కిన ఉపాధి కూలీలు




**-ఎంపీడీవో కార్యాలయం ముందు ప్రదర్శన ధర్నా..**
**-ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపీకేఎంఎస్. డిమాండ్..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 27( మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని.ఎంపీడీవో కార్యాలయం ముందు భారీ ప్రదర్శన ధర్నా నిర్వహించిన ఉపాధి కూలీలు.ఈ యొక్క ధర్నాను ఉద్దేశించి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుల జాటోత్ కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి జీవన భృతి 12000 ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరన్నర గడుస్తున్నప్పటికీ నేటికీ జీవన మృతి ప్రకటించకపోవడం నష్టదాయకమని వెంటనే ఇచ్చిన హామీని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని. సంవత్సరానికి 200 రోజులు దినాలు కల్పించాలని. ఉపాధి కూలీ బీమా కల్పించాలని. ప్రమాదవశాత్తు చనిపోతే తగు నష్టపరిహారం చెల్లించాలని. పని ప్రదేశాల్లో మెడికల్ కిట్లు టెంట్లు తాగునీరు కల్పించాలని. పనిముట్లు అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలో జరుగుతున్న అవకాతలను వెలుగులోకి తీయాలని కూలీలకు ప్లే స్లిప్పులు ఇవ్వాలని. గత సంవత్సర పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తదితర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం సూపర్డెంట్ అంకుబాబుకి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ అధ్యక్షత వహించగా పాల్గొన్నవారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆజాద్ ఏ ఐ యూకేఎస్. జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ. టి యు సి ఐ. జిల్లా ఉపాధ్యక్షులు వై.గోపాలరావు. జిల్లా నాయకులు ఎం రాజశేఖర్. రాయల సిద్దు. పిఓడబ్ల్యూ డివిజన్ నాయకురాలు కంచర్ల జ్యోతి. రేణుక. నిర్మల. ప్రవళిక. లక్ష్మి. ధనమ్మ. కుమారి. రేష్మ. అవిదా బేగం. పాటు ఈ కార్యక్రమం లో ఉపాధి కూలీలు వందలాది మంది పాల్గొన్నారు,జాటోత్ కృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు.

## గజ్వేల్ లో వైష్ణవి ఎంటర్ప్రైజెస్ లో ఉగాది ఆఫర్స్



**గజ్వేల్ మార్చు 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మెయిన్ రోడ్ లో దర్శిని హోటల్ పక్కన ఇటీవల ప్రారంభించిన వైష్ణవి ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రానిక్ అండ్ హోం నీడ్స్ షాపులో ఉగాది ఆఫర్స్ అందుబాటులో ఉన్నాయి ఈ సందర్భంగా వైష్ణవి ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ విష్ణు మాట్లాడుతూ వినియోగదారుల సంతోషమే మా ఆనందమని లాభాపేక్ష లేకుండా సరసమైన ధరలలో ఎలక్ట్రానిక్ అండ్ హోం నీడ్స్ అమ్మడం జరుగుతుందని అందులో భాగంగా ఉగాది పండుగ పురస్కరించుకొని వినియోగదారులకు స్పెషల్ ఆఫర్స్ అందజేయడం జరుగుతుందని టీవీ తీసుకున్న వారికి ఐరన్ బాక్స్ ఫ్రీ,కూలర్ తీసుకున్న వారికి ఐరన్ బాక్స్ ఫ్రీ ,వాషింగ్ మిషన్ తీసుకుంటే త్రీ లీటర్ వాటర్ గీజర్ ఫ్రీ ,ఇలా ప్రతి ఒక్క ఐటెం పై స్పెషల్ ఆఫర్స్ ఉన్నాయని ఈ అవకాశం ఉగాది పండుగ వరకు ఉంటాయని గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## నవోదయ పరీక్ష ఫలితాల్లో విద్యార్థిని ప్రతిభ




**ఇల్లంతకుంట మార్చి 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ లో 5వ తరగతి చదువుతున్న వల్లంపట్ల గ్రామానికి చెందిన టి.రేణుశ్రీ అనే విద్యార్థిని అత్యంత ప్రతిభను కనబరిచి నవోదయ సీటు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్ తెలిపారు.పట్టణ ప్రాంతానికి దీటుగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న కేరళ మోడల్ పాఠశాల నుండి పదుల సంఖ్యలో గత కొన్ని సంవత్సరాలలో విద్యార్థులను ఒకవైపు గురుకుల పాఠశాల,మరోవైపు సైనిక,నవోదయ పాఠశాలలో సీట్లు సాధించగా వారికి విజయానికి కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని,ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. తాజాగా సీటు సాధించిన రేణుశ్రీ ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్,నరేష్ రెడ్డి ఉపాధ్యాయులు బాలకృష్ణ,బిజూ,ఘని,రాజేందర్,మహేందర్,ఎబిన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**ఇల్లంతకుంట మార్చి27( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండలంలోని నర్సక్కపేట గ్రామంలో సిసి రోడ్డు భూమి పూజ చేశారు.బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి 1 కోటి 30 లక్షల రూపాయలు నిధులను కేటాయించారు.అందులో భాగంగా గురువారం నర్సక్కపేట గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి బిజెపి మండల అధ్యక్షులు భూముల్ల అనిల్ కుమార్ బూత్ అధ్యక్షులు దూది సుధీర్ రెడ్డి బోల్ల రాంరెడ్డి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఎలెటి మాధవరెడ్డి,బండి భాస్కర్ రెడ్డి,భెంద్రం సుధాకర్ రెడ్డి,భద్రం రవీందర్ రెడ్డి,సుంకపాక చంద్రశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.


### సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నల్లగొప్పు పుల్లయ్య అత్త గురజాల జయలక్ష్మ

## జల దశ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 27 (మన వార్త ప్రతినిధి )**
ఈరోజు సుజాతనగర్ మండల లో సిరిపురం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నల్లగొపు పుల్లయ్య అత్తగురజాల జయలక్ష్మి దినదశ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యుడు కున్సోత్ ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్ బచ్చలకూర శ్రీనివాసరావు,కాట్రాల తిరుపతిరావు, కొండ కృష్ణ నర్రా శివరామకృష్ణ నల్లగొపు పుల్లయ్య గండమల భాస్కర్ భూక్యా శంకర్ చప్పిడి వెంకటేశ్వర్లు కొంపెల్లి ఐలయ్య కిషన్ ప్రసాద్ లిక్కి నాగరాజు కొమరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ లో మెడికల్ షాపుల మాయాజాలం




**-నామమాత్రంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు....**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 27 మన వార్త ప్రతి నిధి )**
సుజాతనగర్ మండలంలోని మెడికల్ నిబంధన పాటించని మెడికల్ షాప్ లు మెడికల్ షాపు చిన్నదైనా పెద్దదైనా అందులో ఫార్మాసిస్ట్ ఉండాలి. మందులు ఎలా వేసుకోవాలో రోగికి విడమర్చి చెప్పాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి. రోగి శారీరక, మానసిక పరిస్థితిని బట్టే అవసరమైన మందులు ఇవ్వాలి. ఇలా మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధలను పాటించాలి.. కానీ సుజాతనగర్ మండల కేంద్రంలో మందుల దుకాణాల వ్యాపారం కిరాణ షాపుల్లా మారింది. డాక్టర్ రాసిచ్చే చిట్టీతో సంబంధం లేకుండా ఎవరడిగినా మందులు ఇచ్చేస్తున్నారు. డి-ఫార్మసీ/ఎం-ఫార్మసీ సర్టిఫికెట్ ఉంటే చాలు.. మెడికల్ షాపు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే దుకాణదారులు నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.: మీకు తల నొస్తోందా జ్వరం వస్తోందా కడుపు నొప్పి.. ఒళ్లు నొప్పులతో భరించలేకుండా ఉన్నారా? నిద్ర పట్టడం లేదా? ఏం భయం లేదు, అనారోగ్య సమస్యలపై డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే లేదు. తలెత్తిన అనారోగ్యం గురించి చెబితే చాలు.. మెడికల్ షాపుల్లో అన్ని రకాల మందులూ ఇస్తారు. ఎంత మొత్తంలో కావాలన్నా ఇస్తారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరమే లేదు. ఏ మందులు వేసుకోవాలో.. రోజుకు ఎన్ని వేసుకోవాలో... ఎన్ని రోజులు వాడాలో కూడా మెడికల్ షాపుల నిర్వాహకులే చెప్పేస్తారు. ఏ ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నారో ఎవరికీ తెలియదు. అనేక షాపుల్లో కాలం చెల్లిన మందులు యథేచ్ఛగా అమ్ముతున్నారు. అర్హత, అనుభవం లేని వ్యక్తులు ఫార్మసిస్ట్ సర్టిఫికెట్లతో మెడికల్ షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇష్టానుసారం మెడికల్ షాపులు నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు.లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది,, సుజాతనగర్ లో మందుల షాపులు బినామీ వ్యక్తులే నిర్వహిస్తున్నారు. ప్రొఫెషనల్ ఫార్మసిస్టు ఆధ్వర్యంలో అవగాహన ఉన్న సిబ్బందితో మాత్రమే దుకాణాలను నిర్వహించాలి.బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ ఇలా ఏదో ఒక ఫార్మసీ కోర్సు చేసిన వారు మాత్రమే మెడికల్ షాపు నిర్వహించాలి. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ఏజెన్సీలపై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రంగోత్సవ్ సెలబ్రేషన్ లో జిడిఆర్ హై స్కూల్ నుండి ఏడుగురు విద్యార్థుల ప్రతిభ





**- ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ లో విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందజేత..**
**- జిడిఆర్ హై స్కూల్ ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి..**
**గజ్వేల్ మార్చు 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో జిడిఆర్ హై స్కూల్ లో ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, బహుమతులు అందజేశారు. జిడిఆర్ హైస్కూల్ వ్యవస్థాపకులు నరసింహారెడ్డి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ శిల్పారెడ్డి, కరస్పాండెంట్ మనోజ్ కుమార్ రెడ్డి, ఆర్ట్ టీచర్స్ మాధవి, సావిత మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 3న రంగోత్సవ కాంపిటీషన్ లో 69 మంది విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు ఎంచుకున్న కలరింగ్, హ్యాండ్ రైటింగ్, కాలేజ్ మేకింగ్, కార్టూన్ మేకింగ్, తంబు ప్రింటింగ్, టాటో మేకింగ్, స్కెచ్చింగ్, కారికేచర్. ముంబాయి ఆర్గనైజేషన్ రంగోత్సవ్ ఇంటర్నేషనల్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్ వారు నిర్వహించారని అన్నారు. విద్యార్థులు వేసిన వేసిన ప్రతిభను గుర్తించి మా జి డి ఆర్ స్కూల్ నుండి 69 విద్యార్థుల్లో బెస్ట్ 7 విద్యార్థులు గెలుపొందారు. వారిలో 8 వ తరగతి తవుడ అక్షర శ్రీ హ్యాండ్ రైటింగ్ లో ట్రోఫీ విత్ ల్యాప్ టాప్ ఫస్ట్ ప్రైజ్, 1 వ తరగతి గూడూరి రుత్విక్ కలర్ కాంపిటీషన్ లో ట్రోఫీ విత్ మల్టీ కలర్స్ ఎల్ సి డి రైటింగ్ ప్యాడు సెకండ్ ప్రైజ్, 6వ తరగతి కే. మనోజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్టెండ్ స్మార్ట్ వాచ్ త్రాడ్, 2వ తరగతి ఏ. వరుణ్ తేజ్ ట్రోఫీ విత్ బోట్ ఎక్స్టెండ్ స్మార్ట్ వాచ్ ఫోర్త్, యూకేజీ యు. నోమిక ట్రోఫీ విత్ జి శపెడ్ ఎల్ఈడి ల్యాంప్ ఫిఫ్త్, 4వ తరగతి ఎన్. శ్రీహన్ ది ఎసెట్రిక్ పెర్ఫార్మర్ అవార్డ్ పోర్టబుల్ బ్లూటూత్ స్పీకర్ సిక్స్ ప్రైజ్ వీరందరూ కలర్ కాంపిటీషన్లో, 8వ తరగతి బి ప్రసన్న స్కెచ్చింగ్ లో ద క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డ్స్ తో పాటు హెచ్ డి డిజిటల్ కెమెరా విత్ మెడల్ అందుకున్నారు. మిగతా విద్యార్థులకు స్పెక్టాకులర్ పెర్ఫార్మర్ అవార్డ్ అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగున్న ప్రతిభను బయటికి తీయడానికి ఇది చక్కటి వేదిక అని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఈ పాఠశాల యజమాన్యానికి, టీచర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యతోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగున్న ప్రతిభ కళా నైపుణ్యాలను గుర్తించి వారినీ ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఇలాంటివి చాలా ఉపయోగపడి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు...



**-రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్...**
**-పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**
సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రోజు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి , సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని , అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు.ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందు బాటులో ఉండాలని , బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిట లాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా , సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని , మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు , వారిలో ఎంత మందికి ప్రమాద బీమా , సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత , డి.ఈ.ఓ. సత్యనారాయణ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి సమస్యకు నిధులు కేటాయించాలి




**-ప్రభుత్వ విప్ అలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ అసెంబ్లీలో గురువారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య నీటి సమస్య పై మాట్లాడారు. గ్రామాలలో సర్పంచులు , ఎంపిటిసిలు లేకపోవటం వల్ల నీటి ఎద్దడి ఎక్కువైందన్నారు. మన ప్రభుత్వంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో విలేజ్ సెక్రటరీ లకు కొన్ని నిధులు ఇవ్వాలని దీని ద్వారా మంచినీటి ఎద్దడి తిరుతుందన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని , గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు మంజూరు చేయాలని కోరారు. నీటి ఎద్దడి కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు ఎక్కువగా వచ్చే ప్రాంతం కావున నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ కోసం 210 కోట్ల తో మిషన్ భగీరథ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని , ఈ పనులను త్వరగా ప్రారంభీంచాలని అసెంబ్లీ సభాపతిని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య కోరారు కోరారు.

# యాదగిరిగుట్ట డిపో మేనేజర్ గా మురళీ కృష్ణ..



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ గా సి.ఎచ్ మురళీ కృష్ణ గురువారం రోజు భాద్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వద్ద సేవలందించే అవకాశం నాకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆర్టీసీ డిపో కార్మికులు , సిబ్బంది సమన్వయంతో పనిచేసి డిపో కు మంచిపేరు తేవాలని ఆయన కోరారు. నూతన డిపో మేనేజర్ మురళీ కృష్ణ కు డిపో సిబ్బంది ముత్యాలు , మనోజ్ కుమార్ , శ్రీనివాస్ లు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

# అధికారుల నిర్లక్ష్యానికి భద్రాచలంలో భవన కార్మికులమృతి



**-మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి...**

**బూర్గంపాడు/ మనవార్త**

భద్రాచలంలో ఆరంతస్తుల భవనం కూలి భవన కార్మికుల మృతి అందరికీ విధితమే. ఈ కార్మికుల మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని నేషనల్ వైస్ చైర్మన్( హ్యూమన్ రైట్స్) మెండి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీ పాత శ్రీను అనే వ్యక్తి నేషనల్ సేవ ట్రస్ట్ పేరుతో పురాతన భవనంపై డబ్బు మదం,అధికార బలంతో ఆరంతస్తుల భవనం అక్రమంగా నిర్మిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా ఆ భవనం కుప్పకూలి భవన కార్మికుల మృతికి కారకుడయ్యాడని హ్యూమన్ రైట్స్ మెండు భాస్కర్ మండిపడ్డాడు. బహుళ అంతస్తులు నిర్మిస్తున్నప్పుడు సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు గ్రామపంచాయతీ కార్యాలయం అతి సమీపంలో నిర్మిస్తున్న ఈ భవనం గ్రామపంచాయతీ ఈవోకి కనబడలేదా.! ఐటీడీఏ పిఓ కి పట్టదా.! ఆర్డీఓకి అవసరం లేదా.! భద్రాచలం నడిబొడ్డున అక్రమ నిర్మాణాన్ని అడ్డుకట్ట వేయలేకపోయారా.! ఈ మృతుల కుటుంబాలకు సమాధానం ఎవరు చెప్పాలి. ఒకరి స్వలాభం కోసం ఎన్ని ప్రాణాలు బలి తీసుకుంటారు శ్రీరామనవమికి ముస్తాబవుతున్నా భద్రాచలాన్ని, మృతుల భద్రాచలం గా మార్చింది ఎవరు? ఈ పాపానికి వడికట్టిందెవరు? అంటూ హ్యూమన్ రైట్స్ మెండి భాస్కర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారాన్ని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ భవన నిర్మాణ రెస్క్యూ ఆపరేషన్ 24 గంటలు పూర్తికాగా శిధిలాల కింద కొనుఊపిరితో ఉన్న కామేశ్వరరావును వెలికి తీసి హుటా హుటిన దవాఖానకు తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఆ శిథిలాల కింద ఇంకా ఎంతమంది కార్మికులు మృతి చెంది ఉంటారో తెలియని ప్రశ్న, ప్రమాదం పెద్దదైనప్పటికీ ప్రాణ నష్టం తక్కువ జరిగితే బాగుంటుంది అని స్థానికులు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరచి బహుళ అంతస్తులు నిర్మించే వారిపై కొరడా జులిపించి తగిన చర్యలు తీసుకోవాలని, మృతులకు న్యాయం జరిగే వరకూ హ్యూమన్ రైట్స్ అండగా ఉంటాదని హామీ ఇచ్చారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి కారుకుల్తైన వారిని కఠినంగా శిక్షించాలి




**గంభీరావుపేట మార్చి 27 మన వార్త ప్రతినిధి,**

ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్పాస్టర్ ప్రవీణ్ రాజమండ్రి కొంతమూరు వద్ద అనుమానాధాస్పదంగా మరణించడం యావత్తు ప్రజానీకాన్ని ఆలోచింప చేసే విధంగా ఉందని ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం గంభీరావుపేట లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో అత్యున్నత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ హక్కు ఎవరి మతాన్ని వారు గౌరవించుకునేలాగా చట్టంలో ఉందని అలాంటప్పుడు కొంతమంది సామాజిక మాధ్యమాల్లో మతాలను రెచ్చగొట్టడం పరిపాటి అయిపోయిందని వారిపై ప్రభుత్వాలు కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రతి మతాన్ని గౌరవించాలని కొన్ని రోజులుగా పాస్టర్ ప్రవీణ్ చంపేస్తానని బెదిరిస్తున్న వారిని ముందుగా అదుపులో తీసుకొని విచారించాలని పోలీసులపై చట్టంపై అపారమైన నమ్మకం ఉందని ఎలాంటి రాజకీయాల ఒత్తిళ్ల లేకుండా సమగ్ర విచారణ చేపట్టాలని ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పాస్టర్ ప్రవీణ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని దోసల చంద్రం అన్నారు.

# కేంద్ర జౌళి శాఖ మంత్రికి పోచంపల్లి చేనేత కార్మికుల సమస్యల పై లేఖ రాసిన ఎంపీ చామల



**-పోచంపల్లి ఇక్కత్ హ్యాండ్‌లూమ్ లలో జరుగుతున్న నకిలీని నివారించాలి...**

**-భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలోని 30,000 వేల చేనేత వస్త్రాల్లో 15,000 వేల చేనేతలు పోచంపల్లి ఇక్కత్ చీరలను ఉత్పత్తి చేస్తున్నాయి. ప్రత్యక్షంగా , పరోక్షంగా 50,000 వేల కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుంది. 2000 సంవత్సరం నుంచి ఈ డూప్లికేట్ చీరలు , వస్త్రాల తయారీ మొదలైంది. గత పదేళ్ల నుంచి పోచంపల్లి ఇక్కత్ చేనేత మార్కెట్‌ను ఈ నకిలీ చీరలు వెద జల్లుతున్నాయి. పోచంపల్లి చుట్టుపక్కల 40 గ్రామాల్లో సుమారు 15,000 వేల చేనేత వస్త్రాలు రూ. 1,000 కోట్లు. ఇందులో కొన్ని షేర్ల ఎగుమతులు జరుగుతున్నాయి. ఇక్కత్ చీరల డూప్లికేషన్ వల్ల పోచంపల్లి మార్కెట్ వ్యవస్థ దెబ్బతింటుంది. చేనేత కార్మికుల జీవనోపాధి పోతుంది. రూ. 10,000 వేల విలువైన పోచంపల్లి చేనేత పట్టు చీరను రూ. 600/-లకు మాత్రమే నకిలీ చేయవచ్చు. దీంతో పోచంపల్లిలోని నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులు తయారు చేసిన డిజైన్లను వారం రోజుల్లోనే మిల్లు యజమానులు కాపీ కొట్టి మార్కెట్లలో డూప్లికేట్ ఇక్కత్ చీరలను ప్రవేశపెడుతున్నారు. దీంతో అసలు పోచంపల్లి పట్టు , కాటన్ చీరలకు డిమాండ్ తగ్గింది. 2004 సంవత్సరంలో మేధో సంపత్తి హక్కుల ఐపిఆర్ చట్టం ద్వారా పోచంపల్లి ఇక్కత్ డిజైన్‌లు , జియోగ్రాఫికల్ ఇండికేషన్ రిజిస్ట్రీ-జిఐఆర్ కింద నమోదుకు రక్షణ లేకుండా పోయింది. వేలాది మంది చేనేత కార్మికుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. నేత కార్మికులు జీవనోపాధి కోసం ఇతర వృత్తులు మరియు నగరాలకు వలస వెళ్తున్నారు. నైపుణ్యం లేని పనులు చేస్తున్నారు. డీ-స్కిల్లింగ్ జరుగుతుంది. "జీఓఐ" భారత దేశం ఒక వైపు నైపుణ్యం కలిగి ఉంది , మరోవైపు నైపుణ్యం లేని పని కోసం నైపుణ్యం కలిగిన చేనేత నేత. పోచంపల్లి ఇక్కత్ చీరల నకిలీలను నిరోధించేందుకు రూ. 100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఈ ఫండ్ ద్వారా వచ్చే వడ్డీతో ఒరిజినల్ పోచంపల్లి చేనేత చీరలను ట్యాగ్ చేయాలి. టీవీ , సోషల్ మీడియా , హోర్డింగ్స్ మొదలైన వాటిలో బ్రాండ్ అంబాసిడర్ ద్వారా ఆ ట్యాగ్ విస్తృతంగా ప్రచారం చేయబడాలి , డూప్లికేట్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వెసులుబాటును పొందుతున్నారు. ఇట్టి లేఖకు కేంద్ర మంత్రి బదులు ఇస్తూ తక్షణ చర్యల కొరకు సంబంధిత శాఖకు పంపండం జరిగిందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ కు జనాలు భయపడుతున్నారు




**-రూ. 14 లక్షల భూమికి రూ. 28 కోట్ల ఎల్ఆర్ఎస్ ఛార్జెస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఒక బల్బ్, ఫ్యాన్ వాడితేనే..వేలల్లో కరెంట్ బిల్లులు వచ్చిన సంఘటనలు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో చూశాం. అసలు బిజినెస్ లు లేని వారికి కోట్లలో ట్యాక్స్ కట్టాలంటూ ఐటీ నుంచి నోటీసులు రావడమూ చూశాం..మరి 14 లక్షల విలువైన భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ. 28 కోట్లు కట్టమనడం ఎప్పుడైనా చూశారా..అయితే , మీరు ఎల్ఆర్ఎస్ చేయించుకోవాల్సిందే. అవును.. ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లో భూముల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనుకునే వారికి రకరకాల అనుభవాలు ఎదురవుతున్నాయి. భూమికి రిజిస్ట్రేషన్ లేక ఒక సమస్య అయితే..ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లోని తప్పులు వినియోగదారులకు మరో తలనొప్పిగా మారాయి. ఇంతకీ ఏం జరిగింది.. ఎల్ఆర్ఎస్ గురించి జనాలు ఎందుకు భయ పడుతున్నారు..ఎల్ఆర్ఎస్ పోర్టల్‌పై వస్తున్న ఆరోపణలు , విమర్శలు ఏంటి.సవివరంగా చూద్దాం రండి.వేలల్లో విద్యుత్ బిల్లులు , ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారుల నుంచి తప్పుడు నోటీసులు అంటే..ఆయా శాఖల్లోని అధికారుల నిర్లక్ష్యమని అంటుంటారు. కానీ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్ విషయంలోనూ ఇదే రీతిన జరుగుతోంది. ఎల్ఆర్ఎస్ పేరుతో పేదలకు కొంత మొత్తంతోనే తమ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ..వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. తాజాగా ఓ వ్యక్తికి 1300 గజాల స్థలం ఉంది. దాని వీలువ రిజిస్ట్రేషన్ శాఖ ప్రకారం అక్షరాల రూ. 14, 52, 000 లక్షలు ఉంది. కానీ , ఎల్ఆర్ఎస్ చేయించుకుందామని రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళితే..అక్కడ ఆ బిల్లు , ఈ బిల్లు అంటూ ఏకంగా రూ. 28 , 94 , 48 , 603 కోట్లకు పైగా ఛార్జీలు కట్టాలని చెబుతున్నారు. ఇది చూసి భూమిని యజమాని అవాక్కయ్యారు. ఇటీవల ఎల్ఆర్ఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. నోటరీ ల్యాండ్స్ గానీ , లే అవుట్‌లో ఉన్న భూములను రెగ్యులరైజ్ చేసుకొనే అవకాశాన్ని ప్రజలకు కల్పించింది. అది కూడా 25 శాతం తగ్గింపు ధరతో ఈ ఎల్ఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిందీ ప్రభుత్వం. అయితే తెలంగాణలో భూములు మార్కెట్ విలువ రూ. లక్షల్లో ఉంటే..ఈ ఎల్ఆర్ఎస్ వెబ్‌సైట్‌లో మాత్రం వాటి రిజిస్ట్రేషన్ ఛార్జీలను రూ. కోట్లలో చూపిస్తుంది. అది కూడా కొన్ని వందల రెట్లలో చూపిస్తుండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దీంతో ఎల్ఎస్ఆర్ వెబ్‌సైట్‌లో అంతా తప్పుల తడకగా ఉందనే విమర్శలు సైతం వెల్లు వెత్తుతోన్నాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ చేసుకోవడానికి ప్రభుత్వం 2025 , మార్చి 31వ తేదీ వరకు గడువు ఇచ్చింది. అంటే మరో రెండు రోజులు మాత్రమే ఎల్ఆర్ఎస్‌కు ఛాన్స్ ఉంది. ఇలాంటి సమయంలో ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లో తప్పులు రావడం , అది కూడా భారీ మిస్టేక్స్ అవడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ ధర లక్షల్లో ఉంటే..వెబ్‌సైట్‌లో మాత్రం అడ్డమైన ఛార్జీల పేరుతో కోట్ల రూపాయిలు చూపిస్తుండడంతో భూములు రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు గడువు ముగుస్తుండటం.. మరోవైపు ఇలా తప్పుడు అమౌంట్ చూపించడంతో ఏం చేయాలో తెలియక వారు ఆందోళనకు గురవుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని , తప్పులను సరి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన జర్నలిస్టులు



**శంకరపట్నం:మార్చి27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మక్త గ్రామానికి చెందిన షేక్ అజీమ్ అతని కుమారుడు రెహమాన్ తండ్రి కొడుకులు ఇద్దరు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా శంకరపట్నం మండల జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మానవతా దృక్పథంతో తమ వంతు సహాయంగా బియ్యం అందజేసి ఉదారత చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు ఉన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలి



**గంభీరావుపేట మార్చి 27 మన వార్త ప్రతినిధి,**

ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ పాస్టర్ ప్రవీణ్ రాజమండ్రి కొంతమూరు వద్ద అనుమానాధాస్పదంగా మరణించడం యావత్తు ప్రజానీకాన్ని ఆలోచింప చేసే విధంగా ఉందని ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం గంభీరావుపేట లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో అత్యున్నత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ హక్కు ఎవరి మతాన్ని వారు గౌరవించుకునేలాగా చట్టంలో ఉందని అలాంటప్పుడు కొంతమంది సామాజిక మాధ్యమాల్లో మతాలను రెచ్చగొట్టడం పరిపాటి అయిపోయిందని వారిపై ప్రభుత్వాలు కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రతి మతాన్ని గౌరవించాలని కొన్ని రోజులుగా పాస్టర్ ప్రవీణ్ చంపేస్తానని బెదిరిస్తున్న వారిని ముందుగా అదుపులో తీసుకొని విచారించాలని పోలీసులపై చట్టంపై అపారమైన నమ్మకం ఉందని ఎలాంటి రాజకీయాల ఒత్తిళ్ల లేకుండా సమగ్ర విచారణ చేపట్టాలని ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పాస్టర్ ప్రవీణ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని దోసల చంద్రం అన్నారు.

# ద్విచక్ర వాహనాలు స్వాధీనం...



**గంభీరావుపేట మార్చి 27 మన వార్త ప్రతినిధి** గంటల వ్యవధిలో దొంగను చాకచక్యంగా పట్టుకున్న గంభీరావుపేట పోలీసులు, 3 ద్విచక్ర వాహనాల స్వాధీనం.జగదాంబ తండ గ్రామానికి చెందిన బాధావత్ గోపాల్ నిన్న అనగా తేదీ 26 3 20 25 రోజున రాత్రి 8 గంటలకు పనులు ముగించుకొని అతని కోళ్ల ఫారం లోపల తన బైకును ఉంచి గేటు తాళం వేసి మరల ఉదయం అనగా ఈరోజు ఉదయం 5 గంటలకు లేచి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు తన 30000 విలువగల బైకును ఎత్తుకు వెళ్ళినారని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింది.కేసు నమోదు చేసి సాక్షులను విచారించిన అనంతరం ఈరోజు పగలు వాహనాలు తనిఖీ చేస్తుండగా బండితో నిందితుడు అయినా మహమ్మద్ మునీర్ తండ్రి పేరు మొహమ్మద్ గౌస్ 37 సంవత్సరాలు కామారెడ్డి పట్టుకోవడం జరిగింది . గంభిరావుపేట మరియు కామారెడ్డి కి చెందిన మరో 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం నిందితుని అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగింది.అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించి దొంగతనాల కట్టడికి సహకరించగలరు అని, ఎస్ఐ గంభిరావుపెట శ్రీకాంత్ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యం వ్యవహరించిన ఎస్పై శ్రీనివాస్ రెడ్డి, పిసి బాల శ్రీనివాస్ ను ఎస్ఐ శ్రీకాంత్ అభినందించారు

# రేషన్ షాపులకు సన్న బియ్యం వచ్చేసాయ్...



**శంకరపట్నం:మార్చి27 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా శంకరపట్నం మండలంలోని అన్ని రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా చేశారు.ఎఫ్ఎస్ సీ కార్డుదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఏప్రిల్ ఒకటి నుండి సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ పై అవగాహన



**శంకరపట్నం:మార్చి27 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** బాలల హక్కుల పరిరక్షణ పై శంకరపట్నం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సీడీపీవో శ్రీమతి అధ్వర్యంలో అంగన్ వాడి టీచర్లకు బాల్య వివాహాలు,డ్రాఫ్ అవుట్ పిల్లలు,బాలకార్మికులు,దత్తత పిల్లల రక్షణ,సంరక్షణ మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,తహసిల్దార్ భాస్కర్,ఎఎస్ఐ సుధాకర్,వైద్యాధికారి శ్రవణ్,ఎంఈఓ లక్ష్మి నారాయణ,ఐసిడిఎస్, సూపర్వైజర్,పద్మ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## జై సంవిధాన్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, మార్చి 27 (మన వార్త ప్రతినిధి రాజు)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఆదర్శనగర్ కమిటీ హాల్ లో 126 డివిజన్, జగద్గిరిగుట్ట, 127 డివిజన్, రంగారెడ్డి నగర్ అధ్యక్షులకు,పార్టీ నాయకులకు ఏర్పాటు చేసిన జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.జై బాపు, జై భీమ్., జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా కాలనీలలో పాదయాత్రలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.నియోజకవర్గంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు డివిజన్ అధ్యక్షులు,పార్టీ నాయకులు, మహిళ అధ్యక్షులు పాల్గొన్నారు..

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందించిన మాజీ ఎంపీటీసీ



**ఇల్లంతకుంట మార్చి 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జామా మసీదులో ముస్లింలకు రంజాన్ మాసం పురస్కరించుకొని గురువారం రోజున ఇఫ్తార్ విందును మాజీ ఎంపీటీసీ సభ్యుడు వొగ్గు నర్సయ్య యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా వొగ్గు నర్సయ్య యాదవ్ మాట్లాడుతూ హిందూ,ముస్లింలు ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎంతో ఐక్యతతో,ప్రేమానురాగాలతో ఉంటారన్నారు.ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాస దీక్ష ఎంతో నిష్టగా చేయడం అభినందనలు అన్నారు.ఈ కార్యక్రమంలో జామమసీదు ప్రెసిడెంట్ నయీం,అజీమ్,హసీఫ్ రజా మునీర్,బాబా,ఫయిమ్,జావిద్,ముబీన్,తాజ్,ఇమ్రాన్,హబీబ్,అశు ,సోహెల్,సలవుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నీ పరిశీలించిన కాయకల్ప బృందం సభ్యులు



**గజ్వేల్ మార్చి 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గురువారం కాయకల్ప పీర్ అసెస్మెంట్ నిర్వహించారు. హైదరాబాద్ గోల్కొండ ప్రభుత్వ దవాఖాన వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాయకల్ప బృందం గజ్వేల్ దవాఖానను పరీక్షించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. కాయకల్ప సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, పద్మావతి, విజేత, పాతిమ, మేరీ సుష్మిత, మనోజ్, లు దవాఖానలోని వివిధ వార్డులు ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, స్వచ్ఛత నిర్వహణ, వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలలో దవాఖాలను క్షుణ్ణంగా పరిశీలించి గ్రేడింగ్ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. అనంతరం వారు ఆసుపత్రి నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్.జయ శ్రీ, ఆర్ఎంవో డాక్టర్ రాము, డ్యూటీ డాక్టర్ శివ ప్రసాద్, డాక్టర్ ప్రతిమ, శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, స్వరూప రాణి, శ్రీనివాస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మెహరాజ్, కాయకల్ప బృందం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ వ్యక్తి మరణిస్తే భార్యకు లేదా భర్తకు వెంటనే పెన్షన్ మంజూరు



**–జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు మార్చి 27 మనవార్త**

కుటుంబంలోని భార్య లేదా భర్త ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వ్యక్తి మృతి చెందిన పక్షంలో భర్త చనిపోతే భార్యకు వృద్ధాప్య లేదా వితంతు పింఛను, భార్య చనిపోతే భర్త 57 సంవత్సరాలు దాటినట్లయితే వృద్ధాప్య పింఛను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జీవో ఎమ్మెస్ నెంబర్ 31 ప్రకారం పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు.నూతన పెన్షన్ పొందాలంటే గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి స్పౌజ్ ఆధార కార్డ్ జిరాక్స్,బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని మరణ ధృవీకరణ పత్రముహొ అందచేయాలని తెలిపారు.జిల్లాలో ఎవరైనా వృద్ధాప్య పెన్షన్ పొందుతూ వ్యక్తి మరణించిన పక్షంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. గ్రామాలలో పలు రకాల పెన్షన్లను పొందుతున్న లబ్ధిదారుల వివరాలను, మృతి చెందిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ గ్రామపంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని యొక్క భార్య లేదా భర్త వివరాలను మండల స్థాయిలో ఎంపీడీఓ ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని, పంచాయితీ సెక్రెటరీ ఇచ్చిన నివేదిక ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్ లాగిన్ లో నమోదు చేసిన వివరాలను ఎంపీడీఓ పరిశీలించి ధృవీకరణ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయిలో పరిశీలించి వెంటనే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# అంబేద్కర్‌ను,రాజ్యాంగాన్ని అవమానించడమే బీజేపీ లక్ష్యం



**ఇల్లంతకుంట మార్చి 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో జై బాపు,జై భీమ్,జై సంవిందాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఫంక్షన్ హాలులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను,భారత రాజ్యాంగాన్ని అవమానించడమే లక్ష్యంగా దేశంలో బీజేపీ పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి సూర దేవరాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూంపెల్లి రాఘవ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రం లో వారు మాట్లాడుతూ బీజేపీ, దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టి రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంట్ హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం కు పిలుపునిచ్చారు.జనవరి 3న ప్రారంభించబడిన ఈ ప్రచారం జనవరి 26, 2026న అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో రాజ్యాంగం మరియు గణతంత్రం యొక్క 76 సంవత్సరాల జ్ఞాపకార్థం 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'తో జరిగే గొప్ప ర్యాలీతో ముగుస్తుంది అని చెప్పారు.దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహాత్మా గాంధీ,బాబాసాహెబ్ అంబేద్కర్,జవహర్‌లాల్ నెహ్రూ వంటి జాతీయ నాయకులను కించపరచటానికి బీజేపీ నాయకత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాన మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని హోం మంత్రితో క్షమాపణ చెప్పిస్తారని మేము ఆశించామని.కానీ ప్రధాని అమిత్ షా కి మద్దతు ఇచ్చి అంబేద్కర్ ని అవమానించడంలో భాగస్వామి అయ్యారు అని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి,మానకొండూరు నియోజకవర్గం మాజీయువజన అధ్యక్షులు అంతగిరి వినయ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య,మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,డైరెక్టర్లు అల్లేపు రజినీకాంత్, వీరేశం,మైనార్టీ అధ్యక్షులు ఎండి జమాల్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బడుగు లింగం,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ రాజేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు,మహిళలు,కార్యకర్తలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి...



**నిజాంపేట మార్చి 27 (మన వార్త ప్రతినిధి రాజు)** భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేటలో వాహనదారులు ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని మియాపూర్ టాఫిక్ పోలీస్ స్టేషన్లో వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత ఇక్కడున్న టౌన్ ప్లానింగ్ అధికారుల ముందు చూపు లేకపోవడం కాసులకు కక్కుర్తి పడి ఇష్టానుసారంగా పర్మిషన్ ఇవ్వడం ద్వారా నిజాంపేట రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ సదుపాయం లేకుండా ఎన్నో కమర్షియల్ బిల్డింగ్స్ వెళ్ళడం జరిగిందని నిజాంపేట కమాన్ నుండి డిమార్ట్ వరకు రోడ్డుపైన వివిధ వర్తక షాపులతో పాటుగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న షాపుల దగ్గరికి వచ్చే కస్టమర్స్ రోడ్డుపైన పార్కు చేయడం ద్వారా వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి కావడమే కాకుండా ఈ యాక్సిడెంట్లు కూడా అవుతున్నాయనిఅలాగే రాజీవ్ గృహకల్ప, బండారి లేఔట్ ,ప్రగతి నగర్ కు వెళ్లడానికి నిజాంపేట పాత గ్రామపంచాయతీ రోడ్డును వాహనదారులు ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారని ఆ దారిలో షాపులు రోడ్డు ఇరువైపులా ఆక్రమించి వ్యాపార కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని కావున పైన తెలిపిన విధంగా రోడ్లను ఆక్రమించిన షాపులను తొలగించి రోడ్డుపైన పార్కు చేసిన వాహనదారులు పైన తగిన చర్యలు తీసుకోవాలని అలాగే ఎన్నారై కాలేజ్ రోడ్డును అదేవిధంగా పాత గ్రామపంచాయతీ రోడ్డును వన్ వేగా రూపొందించాలని మియాపూర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ గారిని కోరడం వారు స్పానుకులంగా స్పందించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సీనియర్ నాయకులు సచిన్ శ్రీనివాస్ గుప్తా వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలను బీజేపీ కాలరాస్తుంది..



**హుజురాబాద్,మార్చి 27( మన వార్త ప్రతినిధి):** ఏ రాజ్యాంగంతో బీజేపీ పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చారో,ఆ రాజ్యాంగాన్ని బీజేపీ నాయకులు అవమానపరుస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన హుజురాబాద్ పట్టణ,మండల జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమ సన్నాహక సమావేశానికి కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రాం రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏఐసీసీ పిలుపు మేరకు వచ్చే నెల ఏప్రిల్ రెండు నుండి రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్ర పేరుతో కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన పాదయాత్రను నిర్వహించబోతున్నమని,దీంట్లో భాగంగా ప్రతీ కార్యకర్త గడప,గడపకు బీజేపీ చేస్తున్న అరాచకాలను తీసుకువెళ్లాలని కోరారు.రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ను కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అవమనపరిచారని,దానికి వెంటనే క్షమాపణ చెప్పాలని,అనంతరం ఆయన్ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ విలువలను కాపాడడం కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి,సొల్లు బాబు,మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,మండల అధ్యక్షుడు,హనుమాన్ దేవస్థాన చైర్మన్,డైరెక్టర్లు,ఎన్ఎస్యూఐ నాయకులు,మహిళా సంఘ నాయకురాలు,సోషల్ మీడియా ఇంచార్జిలు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లిక్కర్ షాప్ లో చోరీ...



**శంకరపట్నం:మార్చి27(మనవార్త ప్రతినిది నేరెల్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ శివారులోని లిక్కర్ షాపులో దొంగలు చోరీ చేసిన సంఘటన గురువారం వెలుగు చూసింది. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ శివారులో దుర్గ వైన్స్ లో బుధవారం అర్ధరాత్రి దొంగలు దుకాణంపై కప్పు రేకులను కట్ చేసి దుకాణంలో దూరి మద్యాన్ని ఎత్తుకెళ్ళారు. గురువారం మద్యం దుకాణం తెరిసిన సిబ్బంది పైకప్పు రేకులు కట్ చేసి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ కొత్తపల్లి రవి క్ల్యూస్ టీం ను రప్పించి వేలు ముద్రలు సేకరించారు. మద్యం దుకాణంలో 2 బీర్లు సీసీ పుటేజి డివిఆర్ ను దొంగలు అనవాళ్ళు లేకుండా ఎత్తుకుపోయారు. చోరికి పాల్పడిన దొంగలు రెండు బీర్ సీసలు ఓ మద్యం బాటిల్ చోరి చేసినట్లు షాప్ యజమాని శ్రీనివాస్ తెలిపారు. షాప్ యజమాని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రవి తెలిపారు.

# బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**గజ్వేల్ మార్చు 27(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మెదక్ పార్లమెంటు సభ్యులు శ్రీ మదవనేని రఘునందన్ రావు పుట్టినరోజు సందర్భంగా మండల స్థాయి లో నిర్వహించిన టాలేంట్ టేస్ట్ పరీక్షలు బిజెపి ఏం ఆర్ ఆర్ యువసెన అధ్వర్యంలో నిర్వహించగా బంగ్లా వెంకటపుర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి కుమ్మరి ప్రవళిక , ద్వితీయ బహుమతి కుమ్మరి శ్రీజ బహుమతులను మెదక్ ఎంపీ శ్రీ మదవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ రావుకు అందజెసిన బిజెపి మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు , విజయ భారతి ,బిజెపి కుకునురుపల్లి,మొలుగు మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి,మణే శ్రీనివాస్, గజ్వేల్ మండల నాయకులు పంజాల కూమార్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కర్ణల శ్రీనివాస్, నరసింహ రెడ్డి,సాలురి శ్రీనివాస్,సాలురి సాయిరాం , అనిల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నింధితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష

**-ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్..**




**ఇల్లంతకుంట మార్చి 27 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలోని దొంగతనం కేసులో నింధితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి గడ్డం మేఘన గురువారం తీర్పు వెల్లడించినట్లు ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేటకి చెందిన గుర్రం సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి అతని మోటార్ కాలిపోయినదాని ఇల్లంతకుంట మండల కేంద్రంలో మోటార్ వైడింగ్ షాపు నిర్వహిస్తున్న ఎర్రోజు వేణు గోపాలచారి వద్దకు తీసుకవెల్లి మరమత్తుల కోసం ఇవ్వగా,హెూలీ పండుగ సందర్భంగా ఎవరూ లేనందున రాత్రివేళ గుర్తు తెలియని వ్యక్తులు వైరు అందాజ 40 మీటర్ల వరకు ఉంటది దాని విలువ దాదాపు నాలుగు వేల రూపాయల వరకు ఉంటుంది దొంగలించక పోయినారని ఇల్లంతకుంట పోలిస్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై రాజు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా దొంగతనం చేసిన వ్యక్తి ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామానికి చెందిన గొట్టే ముక్కల కనకయ్య,తండ్రి నాయకయ్య .వయస్సు 48, ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. అనంతరం ఎస్సై రాజు కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెద్ది విక్రాంత్ వాదించగా సి.ఎం.ఎస్. ఆర్.ఎస్.ఐ శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ తిరుపతి సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి గడ్డం మేఘన నిందితుడికి ఒక (1)సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు ఇల్లంతకుంట ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# పంట పొలాలు పరిశీలించిన వ్యవసాయ అధికారులు...



**గంభీరావుపేట మార్చి 27 మన వార్త ప్రతినిధి**

మండల కేంద్రంలో నిన్నటి రోజు పాటు వివిధ పత్రిక లో వచ్చినటువంటి పంట తెగుళ్ల పై వచ్చిన వార్తకు, అధికారులు వెంటనే స్పందించి, మండలంలోని తహసీలర్ ఆధ్వర్యంలో రైతులను వ్యవసాయ అధికారులను పిలిపించి మీటింగు ఏర్పాటు చేశారు, వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండి , వారికి అన్ని విధాల సూచనలు ఇస్తుండాలని ఎమ్మార్వో మారుతిరెడ్డి కోరారు, వీరితోపాటు హార్వెస్టర్ నడిపించే వారికి, తగు సూచనలు చేశారు. రైతులను నిర్లక్ష్యం చేస్తే.ఏ అధికారి క్షమించనని చెప్పారు. ఏ ఓ అల్లావుద్దీన్ మాట్లాడుతూ ఇకనుండి రైతులకు అన్ని విధాల అందుబాటులో ఉంటామని, చెప్పారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి వివిధ తెగులకు నష్టపోయిన రైతుల పొలాలు అధికారులు ఏ ఓ, సల్లావుద్దీన్, వారి సిబ్బంది పరిశీలించడం జరిగింది. వరి పంటకు కాండం తొలిచూపురుగు, మరియు తెగుళ్లు, వచ్చినాయని గమనించి వారు రైతులకు నివారణ చర్యలు చేసినారు,కాండం తోటుచు పురుగు నివారణ చర్యాలు'కాల్టాప్ హైడ్రోక్లోరైడ్ 50%. 2500 400 గ్రా / మరిన్ని క్లోరోంటుయోనిలియూల్ 0.6మెల్ లైక్ లేదా గోమ్ / ఎకరం పొలం కు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు ఊరు పురోహితులు , రాజు పంతులు, రైతులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు రైతులకు నీళ్ళు అందించాలి..


**-పోలాడి రామారావు..**



**జమ్మికుంట, మార్చి 27( మన వార్త ప్రతినిధి):**

ఎండల తీవ్రత దృష్ట్యా పంటలు ఎండి పోతున్న రైతులకు మరో మూడు వారాల పాటు చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందించాలని ఇందుకు నీటిపారుదల అధికారులు కెనాల్ వెంబడి నిరంతర పర్యవేక్షణ చేయాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ నాయకుడు పోలాడి రామారావు కోరారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్, శంకరపట్నం, వీణవంక,జమ్మికుంట మండలాల పరిధిలోని కాకతీయ కాలువ పరిధిలోని డిబిఎం.4 నుండి డిబిఎం.9 ఉపకాలువల వెంట గురువారం రైతుల తో కలిసి పోలాడి రామారావు పర్యటించి రైతుల పొలాలను పరిశీలించారు. కాలువల వెంట అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం తో చాలా మంది రైతుల పొలాలకు నీళ్ళు అందక పొట్ట దశలో ఉన్న పైరు ఎండి పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారని రామారావు విచారం వ్యక్తం చేశారు. వీణవంక నుంచి జమ్మికుంట వరకు గల చివరి ఆయకట్టు రైతాంగానికి నీళ్ళు సరిగా అందడం లేదని రైతులు దిగాలు చెందుతున్నారని తన పరిశీలనలో తేలిందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే కాలువల వెంట నిరంతర పర్యవేక్షణ చేయాలని ఇందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని రామారావు డిమాండ్ చేశారు. మరో 3 వారాల పాటు రైతాంగానికి నీళ్ళు అందించి చివరి ఆయకట్టు రైతులు పంటలను కాపాడాలని పోలాడి రామారావు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఈద్గా, కబ్రస్థాన్ లను సందర్శించిన మున్సిపల్ కమిషనర్



**జమ్మికుంట, మార్చి 27( మన వార్త ప్రతినిధి):**

ముస్లిముల అతిపవిత్రమైన పండుగ రంజాన్ పండగ సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా, కబ్రస్థాన్ లను గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు చేసుకునేలా ఈద్గా ను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న రంజాన్ ఉపవాసాల అనంతరం ముస్లిం సోదరులు నమాజ్ చేసేందుకు వచ్చే ఈద్గా ప్రాంతాన్ని, రంజాన్ నమాజ్ అనంతరం పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లడానికి కబ్రస్థాన్ లలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను పరిశుద్య కార్మికులతో శుభ్ర చేయించడం జరిగిందన్నారు. ఈద్గా, కబ్రస్థాన్ లలో ప్రహరీ గోడలకు, ఈద్గా ప్రదేశంలో రంగులు వేసి సర్వంగా సుందరంగా అలంకరించినట్లు తెలిపారు. కమిషనర్ మహమ్మద్ అయాజ్ వెంటా శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, పలువురు పాల్గొన్నారు.

# టాస్క్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు



**జమ్మికుంట, మార్చి 27( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజి కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ శిక్షణా కార్యక్రమం గురువారం విజయవంతంగా ముగిసింది. టాస్క్ లో నమోదు చేసుకున్న విద్యార్థులు ఈ కార్యక్రమం వల్ల ఎంతో ప్రయోజనం పొందారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు పెట్టిన అసెస్మెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డా. బి.రమేష్ బహుమతులు అందజేస్తూ వచ్చే సంవత్సరం ఎక్కువ మంది టాస్క్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన టాస్క్ మెంటర్ జె. రాజేష్ ను ప్రిన్సిపాల్ ,టాస్క్ కో-ఆర్డినేటర్ కె.ఉమాకిరణ్ మరియు అధ్యాపకులు సన్మానించారు.

# స్పందన ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు..




**జమ్మికుంట, మార్చి 27( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండలం కొత్తపల్లిలోని స్పందన అనాధాశ్రమంలో పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రభాకర్ గౌడ్ తనయుడు సిద్ధాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు స్పందన అనాధాశ్రమంలో పీఎంకే ఫౌండేషన్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్ కుమారుడు సిద్ధాంత్ గౌడ్ జన్మదిన వేడుకలను జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపెల్లి స్పందన అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, బండారి శ్రీనివాస్ యాదవ్, తాటిగంటి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తైబజర్ వేలం పాట 40 లక్షల 61 వేయి కి

# దక్కించుకున్న పోరండ్ల రమేష్...

**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**



**జమ్మికుంట, మార్చి 27( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో తైబజర్ ఫీజులు వసూలు చేయుటకు గాను గురువారం వేలం నిర్వహించగా పరకాలకు చెందిన పోరండ్ల రమేష్ 40,61,000 రూపాయలకు దక్కించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తైబజార్ ఫీజులు వసూలు చేయుటకై పలు మండలాల నుండి 23 మంది డిడి తీసి వేలం పాటలో పాల్గొనగా, పరకాలకు చెందిన పోరండ్ల రమేష్ వేలం పాటలో దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజి రెడ్డి మెనేజర్, భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం,అనిల్, తదితరులు పాల్గొన్నారు.